# Birthday Celebrations of Former President - A.P.J Abdul Kalam at Dravidian University

## ఘనంగా ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**తేది:15.10.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వర్శిటీ సెనేటు హాలులో వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతుల ఆధ్వర్యంలో ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ చిత్రపటానికి వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీలలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అబ్దుల్ కలామ్ భారత రాష్ట్రపతి పదవికి ముందు ఢిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)తో ఒక ఏరోస్పేస్ ఇంజనీరుగా పనిచేశారన్నారు. భారతదేశం యొక్క "మిస్సైల్ మ్యాన్" అని పిలువబడే కలాం గారు ముఖ్యంగా ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ సాంకేంతిక అభివృద్ధికి కృషి చేశారన్నారు. 2002 అధ్యక్ష ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ద్వారా అభ్యర్థిగా ప్రతిపాదించబడగా, ప్రతిపక్ష కాంగ్రెస్ మద్దతు తెలిపిందన్నారు. భారతదేశంలో 2020లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారన్నారు.



